ముగిసిన నామినేషన్ల ఉపసంహరణ



మధిర ఎన్నికల బరిలో 15 మంది అభ్యర్థులు..

మధిర: ఈ నెల 30న జరగనున్న మధిర శాసనసభ సాధారణ ఎన్నికల్లో పోటీ చేసేందుకు 15 మంది అభ్యర్థులు బరిలో నిలిచారు. నామినేషన్ల పరిశీలన తర్వాత 17 మంది నామినేషన్లు అనుమతించారు. బుధవారం నామినేషన్ల ఉపసంహరణ కార్యక్రమం జరిగింది. దీనిలో భాగంగా కల్యాణం రమేష్, కిషోర్ కుమార్ దొంతమాల నామినేషన్లను ఉపసంహరించుకున్నారు. మిగిలిన 15 మంది అభ్యర్థులు బరిలో నిలిచినట్లు రిటర్నింగ్ అధికారి గణేష్ తెలిపారు.

సత్తుపల్లి బరిలో 23 మంది..

సత్తుపల్లి: సత్తుపల్లి నియోజకవర్గంలో నామినేషన్ల ఉపసంహరణ ఘట్టం ముగిసే సమయానికి 23 మంది అభ్యర్థులు బరిలో నిలిచారు. స్వతంత్ర అభ్యర్థులు గద్దల సుబ్బారావు, అద్దంకి అనీల్ బుధవారం ఉపసంహరించుకున్నట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి అశోక్‌చక్రవర్తి తెలిపారు. సండ్ర వెంకటవీరయ్య(బీఆర్‌ఎస్), మట్టా రాగమయి(కాంగ్రెస్), నంబూరి రామలింగేశ్వరరావు(బీజేపీ), మాచర్ల భారతి(సీపీఎం), శీలం వెంకటేశ్వరరావు(బీఎస్పీ), బీరెల్లి లాజర్(స్వతంత్ర-సీపీఐఎంఎల్ ప్రజాపంథా), కనకపూడి నాగార్జున(ఆలిండియా మహిళా ఎంపవర్‌మెంట్ పార్టీ), మోదుగు చలపతిరావు(అజాద్ సమాజ్‌పార్టీ), మేడా బస్వయ్య(ధర్మసమాజ్ పార్టీ), జాడి చొక్కారావు(స్వతంత్ర), సాద్యాల రాంబాబు(స్వతంత్ర), నామా విజయ్(స్వతంత్ర), నారపోగు దీప్తి(స్వతంత్ర), కొలికపోగు స్వామి(భారత చైతన్య యువజన పార్టీ), పాతకోటి అరుణ(స్వతంత్ర), నారపోగు ప్రసాద్(మన తెలంగాణ రాష్ట్ర సమాఖ్యపార్టీ), మిక్కిలి గాంధీ(బహుజన్‌ముక్తి పార్టీ), ఆకుల పాల్(పిరమిడ్ పార్టీ ఆఫ్ ఇండియా), మాడుగుల చిన్నకృష్ణయ్య(స్వతంత్ర), కుక్కమూడి బాలప్రసాద్(సకలజనుల పార్టీ), చిప్పల వీరయ్య(స్వతంత్ర), అంబోజు సుమలత (అలియన్స్ ఆఫ్ డెమోక్రటిక్ రిఫామ్స్ పార్టీ), ఇస్నాంపల్లి రామారావు(స్వతంత్ర) అభ్యర్థులు బరిలో ఉన్నారు. 31 మంది అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారు. వీరిలో ఆరుగురివి తిరస్కరించగా.. ఇద్దరు తమ నామినేషన్లను ఉపసంహరించుకోవడంతో 23 మంది అభ్యర్థులు బరిలో మిగిలారు.

వైరా బరిలో 12 మంది..

వైరా: వైరా అసెంబ్లీ ఎన్నికల బరిలో మొత్తం 16 మంది నామినేషన్లు దాఖలు చేయగా.. పరిశీలనలో సీపీఎం అభ్యర్థి వజ్జా రామారావు నామినేషన్ తిరస్కరణకు గురైంది. మిగిలిన 15 మందిలో బుధవారం బీఆర్‌ఎస్ రెబల్ అభ్యర్థి లకావత్ గిరిబాబు, కాంగ్రెస్ రెబల్ అభ్యర్థి ధరావత్ రామ్మూర్తి, ఇండిపెండెంట్ అభ్యర్థి శెట్టిపల్లి శ్రీను నామినేషన్లు ఉపసంహరించుకున్నారు. చివరకు 12 మంది అభ్యర్థులు బరిలో నిలిచినట్లు ఆర్‌వో బి.సత్యప్రసాద్ తెలిపారు. బానోత్ మదన్‌లాల్(బీఆర్‌ఎస్-కారు గుర్తు), మాలోత్ రాందాస్ నాయక్(కాంగ్రెస్-చేతి), భూక్యా వీరభద్రం(సీపీఎం- సుత్తికొడవలి నక్షత్రం), బానోత్ రాంబాబు(బీఎస్‌పీ-ఏనుగు), తేజావత్ సంపత్‌కుమార్(జనసేన-గాజుగ్లాసు), గుగులోత్ బావ్‌సింగ్(విద్యార్థుల రాజకీయ పార్టీ-బ్యాటు), నునావత్ వీరు (సీపీఐ(ఎంఎల్) లిబరేషన్- జెండాలో మూడు చుక్కలు), బానోత్ దుర్గా ప్రసాద్ (ఇండియన్‌ప్రజా కాంగ్రెస్-యాపిల్), మాలోత్ శ్యామ్ లాల్ నాయక్(అలయన్స్‌ఆఫ్ డెమెక్రటిక్ రిఫార్మ్స్ పార్టీ-రోటీ మేకర్), ధనసరి వెంకటేశ్వర్లు (గోండ్వానా దండకారణ్య పార్టీ-కొమ్ముబూరతో మనిషి), గుగులోత్ తావురియా (ఇండిపెండెంట్-టీవీ), వర్సా రాములు (ఇండిపెండెంట్- గ్యాస్ సిలిండర్) అభ్యర్థులు ఉన్నారు.

క్లుప్తంగా

ఎమ్మెల్యే వాహనం తనిఖీ

ఏన్కూరు: ఎన్నికల తనిఖీల్లో భాగంగా మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్ ఎదుట వైరా ఎమ్మెల్యే రాములు నాయక్ వాహనాన్ని అధికారులు బుధవారం తనిఖీ చేశారు. ఎమ్మెల్యే అధికారులకు సహకరించారు.

మహిళా ఓటర్లే అధికం

బోనకల్: బోనకల్ మండలంలో మహిళా ఓటర్లే అధికంగా ఉన్నారు. మండల వ్యాప్తంగా 35,835 ఓట్లు ఉండగా వీరిలో మహిళలు 18,351 ఓటర్లు ఉండగా 17,483 మంది పురుష ఓటర్లు ఉన్నారు. పురుషులు కంటే 868 మంది మహిళా ఓటర్లు అధికంగా ఉన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

ముదిగొండ: మండలంలోని బాణాపురం విద్యుత్ సబ్‌స్టేషన్ పవర్‌ట్రాన్స్‌ఫార్మర్ మరమ్మతుల కారణంగా గురువారం ఉదయం 8గంటల నుంచి 11గంటల వరకు, సాయంత్రం 4గంటల నుంచి 6గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని పమ్మి సబ్‌స్టేషన్ ఏఈ వి.నారాయణ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.

జనరల్ బాడీ సమావేశం నిరవధిక వాయిదా

వైరారూరల్: వైరాలోని మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం జరగాల్సిన సర్వసభ్య సమావేశాన్ని నిరవధిక వాయిదా వేస్తున్నట్లు ఎంపీడీఓ డి.కరుణాకర్‌రెడ్డి ప్రకటించారు. ఎన్నికల సమయం కావడంతో ప్రజాప్రతినిధులు ప్రచారాల్లో నిమగ్నం కావడంతో బుధవారం జరగాల్సిన జనరల్ బాడీ సమావేశానికి ఎంపీటీసీ హాజరు కానందున కోరం పూర్తి కాకపోవడంతో వాయిదా వేయడం జరిగింది.

మిస్ట్‌లో వెబ్ డెవలప్‌పై వర్క్‌షాప్

సత్తుపల్లిరూరల్: మండలంలోని కొత్తూరు మదర్‌థెరిస్సా ఇంజనీరింగ్ కళాశాలలో బీటెక్ మూడు, నాలుగో సంవత్సరం చదువుతున్న సీఎస్సీ బ్రాంచ్ విద్యార్థులకు బైనో విజన్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో నాలుగు రోజుల పాటు జరిగే వర్క్‌షాప్ బుధవారం కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ చలసాని హరికృష్ణ ప్రారంభించారు. ఈ వర్క్‌షాప్‌లో వెబ్ డెవలప్‌మెంట్ నిర్వహిన అంశాలపై ప్రాక్టికల్ నాలెడ్జ్, హ్యాండ్‌ఆన్ ట్రెనింగ్ విద్యార్థులు ఇవ్వటం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ఇంజనీరింగ్ డీన్ డాక్టర్ జాకీర్ హుస్సేన్, ఐక్యూ ఏసీ క్వార్డినేటర్ డాక్టర్ ఎం.వి.రామచంద్రరావు, డాక్టర్ బీఎస్‌వి మధుబాబు పాల్గొన్నారు.

నాయీ బ్రాహ్మణ సంఘం మండల కమిటీ ఎన్నిక

కొణిజర్ల: మండల నాయీబ్రాహ్మణ సంఘం నూతన కమిటీని బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సంఘం జిల్లా అధ్యక్షుడు తూముల నాగభూషణం ఉపాధ్యక్షుడు దేవరకొండ శ్రీనివాసులు, జిల్లా కమిటీ సభ్యుడు కుదురుపాక శ్రీహరిల సమక్షంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. సంఘం నూతన అధ్యక్ష,ఉపాధ్యక్షులుగా కొలిపాక వెంకటేశ్వర్లు, బెజవాడ రాంబాబు, కుదురుపాక రమేష్, కుదురుపాక జగదీష్, గుడివాడ వెంకటేశ్వర్లును ఎన్నుకున్నారు. సభ్యులుగా తిరపయ్య, నాగరాజు, నవీన్‌కుమార్, లక్ష్మణరావు, శ్రీను, పరశురామ్, నాగేశ్వరరావు, రవిలను ఎన్నుకున్నారు.

జెడ్పీ చైర్మన్‌గా మధిరకు ఏం చేశావు?



బంజరలో భట్టికి స్వాగతం పలుకుతున్న మహిళలు



కూలీలతో మాట్లాడుతున్న భట్టి విక్రమార్క

- 'లింగాల'ను ప్రశ్నించిన సీఎల్పీ నేత భట్టి విక్రమార్క
- కాంగ్రెస్ అధికారంలోకి వస్తే నిధుల వరద పారిస్తానని వెల్లడి

ఎర్రుపాలెం: జెడ్పీ చైర్మన్‌గా ఐదేళ్లు, అధికార పార్టీలో పదేళ్లు కొనసాగిన బీఆర్‌ఎస్ అభ్యర్థి లింగాల కమల్‌రాజ్ మధిర నియోజకవర్గానికి ఏం మేలు చేశారో చెప్పాలని సీఎల్పీ నేత, కాంగ్రెస్ అభ్యర్థి మల్లు భట్టి విక్రమార్క ప్రశ్నించారు. ఎర్రుపాలెం మండలంలోని పలు గ్రామాల్లో బుధవారం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా భట్టి మాట్లాడుతూ.. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఎరుపాలెం మండలానికి నిధుల వరద పారించి మండల ముఖ చిత్రాన్ని మారుస్తానని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో మధిర నియోజకవర్గానికి రూ.వందల కోట్ల నిధులు తీసుకొచ్చానని, ప్రతిపక్ష నేతగా ఉన్న సమయంలోనూ ప్రభుత్వంతో పోరాడి పని చేయించానని తెలిపారు. చింతకాని మండలంలో దళిత మహిళ మరియమ్మ లాకప్ డెత్ కేసు విషయంలో ప్రభుత్వాన్ని నిలదీయడంతోనే దళిత బంధు పథకానికి రూపకల్పన జరిగిందని భట్టి వెల్లడించారు. ఈసందర్భంగా పలు గ్రామాల్లో బీఆర్‌ఎస్, సీపీఎం నాయకులు భట్టి సమక్షాన కాంగ్రెస్‌లో చేరారు. కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి, పీసీసీ సభ్యుడు శీలం ప్రతాపరెడ్డితో పాటు అయిలూరి వెంకటేశ్వరరెడ్డి, బండారు నర్సింహారావు, మల్లెల లక్ష్మణరావు, కడియం శ్రీనివాసరావు, శీలం శ్రీనివాసరెడ్డి, అనుమోలు కృష్ణారావు, వేజండ్ల సాయి, సామనూరి కృష్ణార్జునరాజు, శీలం అక్కిరెడ్డి, దేవరకొండ రాజీవ్‌గాంధీ తదితరులు పాల్గొనగా టీడీపీ మండల అధ్యక్షుడు దోమందుల సామేలు, వైఎస్సార్టీపీ నాయకులు వేమిరెడ్డి మల్లారెడ్డి, షేక్ ఇస్మాయిల్, శౌరి మద్దతు పలికారు.

భట్టికే మా మద్దతు..

మధిర: కాంగ్రెస్ అభ్యర్థి, సీఎల్పీ నేత మల్లుభట్టి విక్రమార్కకు ఈ ఎన్నికల్లో మద్దతు తెలుపుతున్నట్లు టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డాక్టర్ వాసిరెడ్డి రామనాథం తెలిపారు. మధిరలో జరిగిన టీడీపీ శ్రేణుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ భట్టి గెలిస్తేనే మధిర నియోజకవర్గ అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలవుతాయనే నమ్మకంతో మద్దతు ప్రకటించినట్లు చెప్పారు. నాయకులు సునీల్, రాణి, రామకోటి, హనుమంతరావు, శేఖర్ బాబు, రమేష్, సామేలు, పుల్లారావు, కృష్ణారావు, వెంకటేశ్వరరావు, సత్యనారాయణ పాల్గొన్నారు.

భట్టి గెలుపు.. భవిష్యత్‌కు మలుపు

మధిర/బోనకల్: మధిర నియోజకవర్గం నుంచి మల్లు భట్టి విక్రమార్క గెలిస్తే రాష్ట్ర భవిష్యత్‌కు మలుపు అవుతుందని భట్టి తనయుడు మల్లు సూర్య విక్రమాదిత్య, బోనకల్ మండల మహిళా అధ్యక్షురాలు అమిరేసి ప్రమీల తెలిపారు. బుధవారం మధిర మున్సిపాలిటీలోని 21వ వార్డులో, బోనకల్ మండలంలోని ముష్టికుంట్ల గ్రామంలో వారు పర్యటించారు. ఇంటింటికీ తిరిగి కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారంటీ సంక్షేమ పథకాలను వివరించి ఓట్లు అభ్యర్థించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు మిరియాల రమణగుప్త, కౌన్సిలర్ కోనా ధనికుమార్, మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రంగా హనుమంతరావు, రంగా శ్రీనివాసరావు, యర్రగుంట రమేష్, టీవీ రెడ్డి, దారా బాలరాజు, తూమాటి నవీన్ రెడ్డి, అద్దంకి రవికుమార్, ఆదిమూలం శ్రీను, కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి బందం నాగేశ్వరరావు, మైనారిటీ సెల్ మండల అధ్యక్షుడు షేక్ షాజాహాన్, పిల్లలమర్రి నాగేశ్వరరావు, మురళి, ముస్తాఫా, జానిమియా, శ్రీలత, వనజ, భారతి తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల నిబంధనలు పాటించాలి



వైరా: ఈవీఎం స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద రికార్డు పరిశీలిస్తున్న పరిశీలకులు

వైరా/ఏన్కూరు: నిబంధనలు పాటిస్తూ.. ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా ప్రతి రాజకీయ పార్టీ అధికారులకు సహకరించాలని ఎన్నికల పరిశీలకులు మంజునాథ, కానారామ్‌లు తెలిపారు. బుధవారం వైరా రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో పలు పార్టీల నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి రాజకీయ పార్టీ నాయకుడు ఎన్నికల ఖర్చులు, నిబంధనలు మేరకు ప్రచారం చేయాలని సూచించారు. అనంతరం స్థానిక సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాలలో ఏర్పాటు చేసిన ఈవీఎం స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద భద్రతను తనిఖీ చేశారు. కమీషనింగ్ చేసే గదిలో సీసీ కెమెరాలు, భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆర్‌ఓ సత్యప్రసాద్‌ను ఎన్నికల సిబ్బంది, పోలింగ్ బూత్‌లలో సౌకర్యాలు వంటి వాటిపై ఆరా తీశారు. అదే విధంగా ఏన్కూరు మండలంలోని టీయల్‌పేట, ఏన్కూరు, బురదరాఘవాపురం, బీఎస్‌తండాల్లోని పోలింగ్‌బూత్‌లను పరిశీలించి.. అక్కడి సౌకర్యాలపై తహసీల్దార్ శేషగిరిరావును అడిగి తెలుసుకున్నారు. అనంతరం పోలీస్‌చెక్‌పోస్టును సందర్శించారు. వారి వెంట ఏసీపీ యంఏ రహమాన్, సీఐ సాగర్ నాయక్, తహసీల్దార్ కేవీ శ్రీనివాస్, ఎంపీడీఓ కృష్ణ, ఎస్సై బాదావత్ రవి, ఆర్‌ఐ నవీన్, బీఎల్‌ఓలు తదితరులు ఉన్నారు.

బీజేపీతోనే అభివృద్ధి సాధ్యం

తల్లాడ/పెనుబల్లి: తెలంగాణాలో బీజేపీ అధికారంలోకి వస్తేనే అభివృద్ధి జరుగుతుందని బీజేపీ సత్తుపల్లి అసెంబ్లీ అభ్యర్థి నంబూరి రామలింగేశ్వరరావు అన్నారు. బుధవారం తల్లాడ, పెనుబల్లి మండలాల్లోని పలు గ్రామాల్లో ఆయన ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు వెంకటరామారావు, సత్తుపల్లి బీజేపీ ఇన్‌చార్జ్ వెంకటరమణ, నియోజకవర్గ కన్వీనర్ వీరంరాజు, బాలాజీనాయక్, కృష్ణారావు, రమేష్, యువమోర్చా అధ్యక్షుడు సుధాకర్, నాగేశ్వరరావు, బీజేపీ మండల అధ్యక్షులు నరసింహారావు, జిల్లా అధికార ప్రతినిధి మధుసూదన్‌రావు, ప్రధాన కార్యదర్శి రాము, ఎస్టీ, ఎ స్సీ మోర్చా అధ్యక్షులు రమేష్, మహేష్ పాల్గొన్నారు.

మాయమాటలు నమ్మొద్దు..

ఎర్రుపాలెం: బీఆర్‌ఎస్, కాంగ్రెస్ మాయమాటలు నమ్మొదని మధిర నియోజకవర్గ బీజేపీ అభ్యర్థి పెరుమాళ్లపల్లి విజయ్‌రాజ్ అన్నారు. బుధవారం ఎర్రుపాలెం మండలంలోని తెలంగాణా తిరుపతి జమలాపురం శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో పూజలు జరుపుకున్నారు. అనంతరం గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అనంతరం విలేకరులతో మాట్లాడారు. మోదీ ప్రవేశపెట్టిన పథకాలను గడపగడపకు తెలియజేయాన్నారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ అధ్యక్షులు శ్రీనివాసరావు, చంద్రమశేశ్వరరావు, రామకృష్ణ, మోహన్‌రావు ఉన్నారు.

కాంగ్రెస్‌తోనే అభివృద్ధి

వేంసూరు: అన్ని వర్గాల అభివృద్ధి, సంక్షేమం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని ఆ పార్టీ అభ్యర్థి మట్టా రాగమయి అన్నారు. బుధవారం మండలంలోని పలు గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో నరసింహారావు, భాను, సత్యనారాయణరెడ్డి, సోమిరెడ్డి, జగన్‌మోహన్‌రావు పాల్గొన్నారు.

రాగమయిని గెలిపించాలి..

కల్లూరురూరల్: సత్తుపల్లి కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ మట్టా రాగమయిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని బుధవారం మండలంలోని నారాయణపురంలో ఏర్పాట చేసిన విలేకరుల సమావేశంలో రాష్ట్ర కాంగ్రెస్ ప్రచార కమిటీ కోకన్వీనర్ పొంగులేటి శ్రీనివాసరెడ్డి కోరారు. కార్యక్రమంలో మట్టా రాగమయిని, దయానంద్ పాల్గొన్నారు.

కారేపల్లి: ఆరు గ్యారంటీ పథకాలతో రాష్ట్రాన్ని అభివృద్ధి చేసుకుందామని వైరా కాంగ్రెస్ అభ్యర్థి మాలోత్ రాందాస్ నాయక్ అన్నారు. బుధవారం కారేపల్లి మండలంలోని పాతకమలాపురం, కొత్తకమలాపురం, దుబ్బతండా, గేటుకారేపల్లి, రేగులగూడెం, మాధారం, గుంపెళ్ల గూడెం గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో మంజుల, చంద్రప్రకాశ్, తిరుపతిరావు, నాగేశ్వరరావు, పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

బోడెపుడి స్ఫూర్తితో పనిచేస్తా

మధిర: మధిర నియోజకవర్గం నుంచి సీపీఎం తరపున పోటీ చేస్తున్న తనను గెలిపిస్తే బోడెపూడి స్ఫూర్తితో నియోజకవర్గ అభివృద్ధికి పనిచేస్తానని పాలడుగు భాస్కర్ తెలిపారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం ఆయన మధిర పట్టణంలోని పలు కాలనీలతో పాటుగా.. ఆత్కూర్, సిరిపురం, రొంపిమళ్ల, మల్లవరం, జాలిముడి, రామచంద్రాపురం గ్రామాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. మధిర నియోజకవర్గ ప్రజలు సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు నరసింహారావు, సైదులు, ప్రభాకర్, రాధాకృష్ణ, విల్సన్, జాని, శ్రీను, విజయ్ పాల్గొన్నారు.

ఓటు వేయొద్దు..

వైరారూరల్: తమ స్వార్థపు రాజకీయలు, సొంత ప్రయోజనాల కోసం పార్టీ జెండాలు మర్చి అమ్ముడుపోయే వారికి ఓటు వేయొద్దని సీపీఎం అభ్యర్థి భూక్యా వీరభద్రం అన్నారు. మండలంలోని జింకలగూడెం, గొల్లపూడి, పాలడుగు, వల్లాపురం, అష్టగుర్తి, గొల్లెనపాడు, గ్రామాల్లో బుధవారం విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు రాంబాబు, సత్యనారాయణ, ఝాన్సీ, రమణ, సుధాకర్, శ్రీనివాసరావు, మోహన్‌రావు పాల్గొన్నారు.

ఫిజియోథెరపీ సేవలు వినియోగించుకోవాలి

చింతకాని: దివ్యాంగ పిల్లల కోసం నిర్వహించే ఫిజియోథెరపీ సేవలను ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని ఫిజియోథెరపీ వైద్యురాలు వల్లూరి వసంత తెలిపారు. మండలంలోని లచ్చగూడెం ఉన్నత పాఠశాల ఆవరణలోని భవిత కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర సమగ్ర శిక్ష అభియాన్ సహకారంతో మండల విద్యాశాఖాధికారి పర్యవేక్షణలో ప్రత్యేక అవసరాలు కల్గిన దివ్యాంగ పిల్లలకు బుధవారం ఫిజియోథెరపీ వైద్యసేవలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మండలంలో ప్రతివారం నిర్వహించే ఈ సేవలను ప్రతి ఒక్క దివ్యాంగుడు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఐఈఆర్పీలు కేఎస్ కృష్ణారావు, భూక్యా దస్లీ, భవిత కేంద్రం సంరక్షురాలు లలితకుమారి, అంగన్‌వాడీ సిబ్బంది పాల్గొన్నారు.



ఫిజియోథెరపీ చేస్తున్న వైద్యురాలు వసంత

అభివృద్ధిని చూసి ఆదరించండి



ఎమ్మెల్యే సండ్రకు తిలకం దిద్దుతున్న మహిళ



పెనుబల్లి: మాట్లాడుతున్న రాజ్యసభ సభ్యుడు బండి పార్థసారథిరెడ్డి


వేంసూరు/పెనుబల్లి: సత్తుపల్లి నియోజకవర్గంలో అభివృద్ధి చూసి ఆదరించాలని ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం ఎంపీ బండి పార్థసారథిరెడ్డితో కలిసి వేంసూరు, పెనుబల్లి మండలంలోని పలు గ్రామాల్లో విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు ప్రతి దళిత కుటుంబానికి దళితబంధుతో పాటు బీసీబంధు ఎంపికైన వారికి చెక్కులు అందిస్తామని తెలిపారు. అదే విధంగా పలు ఆత్మీయ సమ్మేళనాలకు హాజరైన ఎంపీ బండి పార్థసారథిరెడ్డి మాట్లాడుతూ.. కారుగుర్తుపై ఓటు వేసి ఎమ్మెల్యే సండ్ర భారీ మెజారిటీతో గెలిపించాలన్నారు. సత్తుపల్లి నియోజకవర్గం మరింత అభివృద్ధి జరగాలంటే కేవలం సండ్రతోనే సాధ్యపడుతుందని, ప్రజలు ప్రతిపక్షాల మాయమటలు నమ్మొదన్నారు. ఈ కార్యక్రమాలల్లో ఎంపీపీ పగుట్ల వెంకటేశ్వరరావు, జెడ్పీటీసీ మారోజు సుమలత, పాలా వెంకటరెడ్డి, గొర్ల సంజీవరెడ్డి, జెడ్పీటీసీ మోహన్‌రావు, ఎంపీపీ ఆలేఖ్య, పార్టీ మండల అధ్యక్షులు వెంకట్రావు, మండల నాయకులు వెంకటేశ్వరరావు, అశోక్‌కుమార్, గిరిజాపతిరావు, సర్పంచ్ పంతులీ, తావునాయక్, సుధాకర్‌రావు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, సొసైటీ చైర్మన్లు పాల్గొన్నారు.

సండ్రను గెలిపించాలి..

తల్లాడ: మండలంలోని నూతనకల్, రంగంబంజర గ్రామాల్లో బుధవారం సత్తుపల్లి బీఆర్‌ఎస్ అభ్యర్థి సండ్ర వెంకటవీరయ్య కుమారులు సండ్ర భార్గవ్, తేజలు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ నెల 30వ తేదీన జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో కారు గుర్తుపై ఓటేసి వెంకటవీరయ్యను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.

లక్ష్మీపురంలో అయ్యప్ప స్వాముల ఇరుముడి కార్యక్రమంలో పాల్గొని అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో నూతనకల్ సర్పంచ్ తూము శ్రీనివాసరావు, ఎస్.కె.బాబు, ఎంపీటీసీ మోహన్, లక్ష్మణ్‌రావు, నరేష్‌రాజు, శ్రీనివాసరెడ్డి, ప్రదీప్‌రెడ్డి, రవీందర్, సురేష్, రవి, అంజయ్య పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ గెలుపు ఖాయం



మాట్లాడుతున్న జెడ్పీ చైర్మన్ కమల్‌రాజ్

ముదిగొండ: రానున్న ఎన్నికల్లో బీఆర్‌ఎస్ అత్యధిక మెజార్టీతో గెలుస్తుందని జెడ్పీ చైర్మన్ లింగల కమల్‌రాజ్ అన్నారు. బుధవారం మండలంలోని పలు గ్రామాల్లో ఎన్నకల ప్రచారం నిర్వహించారు. ఈ క్రమంలో కమల్‌రాజ్‌కు ఘనస్వాగతం పలికారు. కార్యక్రమంలో రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావు, ఎంపీపీ సామినేని హరిప్రసాద్, జెడ్పీటీసీ సభ్యురాలు పసుపులేటి దుర్గ, రైతు సమితి మండల కన్వీనర్ పోట్ల ప్రసాద్, మేడేపల్లి సొసైటీ చైర్మన్ సామినేని వెంకటేశ్వరరావు, నాయకులు లక్ష్మారెడ్డి, వెంకట్‌గౌడ్, వాసు, బ్రహ్మారెడ్డి, సీతారామయ్య తదితరులు పాల్గొన్నారు.


పెనుబల్లిలోని బొడ్రాయికి దాతల విరాళం

పెనుబల్లి: పెనుబల్లి గ్రామంలో బొడ్రాయికి దాతలు, టైల్స్, వెండి కళ్లు, రంగులు విరాళంగా అందజేశారు. వీయంబంజర్ అభయాంజనేయ టైల్స్ యజమాని రాము బొడ్రాయికి టైల్స్, శ్రీసాయి వెంకట కృష్ణ జ్యూలరీ యజమాని వేముల కిరణ్ వెండి కళ్లు, కార్తికేయ ఎంటర్‌ప్రైజెస్ రాచబంటి పవన్ రంగులు విరాళంగా అందించారు. దాతలందరికీ కమిటీ సభ్యులు పెద్దగౌడ వంగా కృష్ణ, మిద్దెస్వామి, వేముల బాబురావు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఆలయ అర్చకులు శ్రీరంగం నరసింహాచార్యులు పాల్గొన్నారు.

ఒక్క అవకాశం ఇవ్వండి

వైరారూరల్: వైరా నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు ప్రజలు ఒక్క అవకాశం కల్పించాలని బీఆర్‌ఎస్ అభ్యర్థి బానోత్ మదన్‌లాల్ అన్నారు. బుధవారం మండలంలోని పాలడుగు, వల్లాపురం, అష్టగుర్తి, గొల్లెనపాడు, గొల్లపూడి, రెబ్బవరం, తాటిపూడి, జింకగూడెం, కోస్తాల గ్రామాల్లో పర్యటించారు. ఎంపీపీ పావని, జెడ్పీటీసీ కనకదుర్గ, వెంకటేశ్వర్లు, మోహన్‌రావు, కృష్ణార్జున్‌రావు పాల్గొన్నారు.

ఓటు హక్కుపై అవగాహన



మాట్లాడుతున్న ఎంపీడీఓ మహాలక్ష్మి

కొణిజర్ల: ఈ నెల 30న జరిగే ఎన్నికల్లో ప్రతి ఒక్కరు ఓటు హక్కు వినియోగించుకోవాలని ఎంపీడీఓ మహాలక్ష్మి అన్నారు. బుధవారం కొణిజర్ల జెడ్పీ ఉన్నత పాఠశాలలో ఓటరు నమోదు, ఓటు హక్కుపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. అనంతరం సీవిజిల్ యాప్ గురించి వివరించారు. గ్రామాల్లో అవినీతి జరుగుతున్నట్లు సమాచారం ఉంటే సీవిజిల్ యాప్ ద్వారా అధికారులకు తెలపాలన్నారు. కార్యక్రమంలో హెచ్‌ఎం శాంత కుమారి, పంచాయతీ కార్యదర్శి రాజేశ్వరి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

టీఎస్‌ఎస్ కళాబృందంచే..

సత్తుపల్లిరూరల్: ఓటర్లను చైతన్యం కలిగించేందుకు పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ సాంస్కృతిక సారధి నలగాటి సుధాకర్‌రావు, టీఎస్‌ఎస్ కళాబృందం బుధవారం సత్తుపల్లిలో ఓటరు చైతన్య రథంతో సత్తుపల్లి పట్టణంలోని పలు కూడళ్లలో అవగాహన కల్పిస్తున్నారు. ఓటు హక్కు, ఓటు వినియోగం, ఓటు ప్రాముఖ్యతలపై కళా ప్రదర్శనలు ఇచ్చారు. కార్యక్రమంలో టీఎస్‌ఎస్ టీం కోఆర్డినేటర్ మిమిక్రీ సుధాకర్, లక్ష్మయ్య, కొండ్రు జ్యోతి, మాచర్ల కృష్ణ పాల్గొన్నారు.

'ఓటు ప్రాముఖ్యత'పై విద్యార్థులకు పరీక్ష

కారేపల్లి: 'ఓటు ప్రాముఖ్యత'అనే అంశం పై మండలంలోని గేటుకారేపల్లి , ఉసిరికాయలపల్లి ఆశ్రమ పాఠశాలల్లో విద్యార్థులకు వ్యాస రచన, చిత్రలేఖనం, క్విజ్ పోటీలను బుధవారం నిర్వహించారు. జిల్లా కలెక్టర్, ఐటీడీఏ పీఓ ఆదేశాల మేరకు ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు నామానాయక్, వి నారాయణ ఆధ్వర్యంలో పోటీలను నిర్వహించి, ప్రతిభ చూపిన వారికి బహుమతులు అందజేశారు.

జాతీయ ప్రకృతి దినోత్సవం

బోనకల్/కల్లూరు: మండలంలోని రావినూతల పాఠశాలలో బుధవారం సోషల్‌ఫోరం ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ ప్రకృతి వైద్య దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా మానవ జీవితంలో ప్రకృతి పాత్ర అనే అంశంపై ఉపన్యాస పోటీలను నిర్వహించారు. ఈ పోటీల్లో బ్రాహ్మణపల్లి పాఠశాలకు చెందిన వెంకటస్వాతి మొదటి బహుమతి సాధించగా, రావినూతల పాఠశాలకు చెందిన యశ్వంత్ రెండో బహుమతి సాధించాడు. అదే విధంగా కల్లూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో కల్లూరు మండల సాంఘీక శాస్త్ర ఫోరం వారిచే నిర్వహించబడిన 'మానవ జీవన విధానాలలో ప్రకృతి పాత్ర'పై పోటీ నిర్వహించారు. పోటీలో కల్లూరు బాలికోన్నత పాఠశాల విద్యార్థిని ఆర్.శివనందిని ప్రథమస్థానం, చంద్రుపట్ల ఉన్నత పాఠశాలకు చెందిన ఎన్.జోత్స్న న ద్వితీయ స్థానం సాధించింది. విజేతలకు నిర్వాహకులు బహుమతులు ప్రధానం చేశారు. కార్యక్రమంలో ఫోరం అధ్యక్షులు ఎస్.వీరయ్య, హెచ్‌ఎం శ్రీనివాస్, ఉపాధ్యాయులు సోమేశ్వరరావు, పద్మ, శ్రీను, మగ్బుల్, శ్రీనివాసరెడ్డి, వెంకటేశ్వరరావులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీలో చేరిక

కారేపల్లి: మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి, వైరా కాంగ్రెస్ అభ్యర్థి మాలోత్ రాందాస్ నాయక్ సమక్షంలో పలువురు బీఆర్‌ఎస్ నుంచి కాంగ్రెస్ పార్టీలో ఖమ్మంలోని పొంగులేటి క్యాంపు కార్యాలయంలో బుధవారం చేరారు. ఈ సందర్భంగా.. వారికి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కాంగ్రెస్ పార్టీ జెండా కప్పి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో మాధారం ఎంపీటీసీ సభ్యురాలు భాగం రూపా, భర్త భాగం నాగేశ్వరరావు, బీఆర్‌ఎస్ ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు బిందె రమేష్, ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు రమేష్, మంగళితండా సర్పంచ్ పిల్లలమర్రి స్వర్ణ, గుంపెళ్లగూడెం గ్రామ శాఖ అధ్యక్షులు వీరన్న (చక్రం), తొగర శ్రీను తదితరులు ఉన్నారు.

రామనరసయ్యనగర్‌లో..

కొణిజర్ల: మండలంలోని రామనరసయ్యనగర్‌లో బీఆర్‌ఎస్ పార్టీ నుంచి సుమారు 50 కుటుంబాలు డీసీసీ అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గా ప్రసాద్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారిలో ఉపసర్పంచ్ దండుగుల పద్మ, దండుగుల ఏడుకొండలు, ఎస్‌ఎంసీ చైర్మన్ చందు, వెంకటేశ్వర్లు, నవీన్‌ల నాయకత్వంలో కాంగ్రెస్‌లో చేరగా.. వారందరికీ డీసీసీ అధ్యక్షుడు కాంగ్రెస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో టీపీసీసీ సభ్యుడు నారాయణరావు, ఎంపీపీ మధు, నాయకులు పుల్లయ్య, సౌజన్య, సౌందర్య, ఎంపీటీసీ కోటేశ్వరరావు, కోటేష్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.